సర్వేకు ప్రజలు సహకరించాలి : ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్‌లో సర్వే తీరును పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్, నవంబర్ 12 : సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలో సర్వే జరుగుతున్న తీరును మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : మండలకేంద్రంలో సర్వే ప్రక్రియను ఆర్డీఓ వేణుమాధవ్ పరిశీలించారు. తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత తదితరులున్నారు.

నడిగూడెం : మండలంలోని రామాపురం గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వేను మండల తాసీల్దార్ సరిత పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్యూమరేటర్లకు సహకరించాలని ప్రజలకు సూచించారు.

పెన్‌పహాడ్ : మండలంలోని మహ్మదాపురం, లాల్‌సింగ్ తండా గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర సర్వే, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్ పరిశీలించి మాట్లాడారు. తాసీల్దార్ ధరావత్ లాలూనాయక్, ఏపీఎం అజయ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, సంఘ బంధం అధ్యక్షురాలు నీరజ, వీఓఏ విజయ, ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్ : పట్టణంలో జరుగుతున్న సర్వే తీరును మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ పరిశీలించి మాట్లాడారు. ఇంటి ముందు స్టిక్కర్ వేయకున్నా, ఆ సమయంలో మీరు అందుబాటులో లేకున్నా వార్డు అధికారికి తెలిపితే వారు ఎంటర్ చేస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, డీలింగ్ అసిస్టెంట్ గోపాపారావు రాజు, గౌసుద్దీన్, మనోజ్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో మల్లీశ్వరికి ద్వితీయ బహుమతి

మల్లీశ్వరిని అభినందిస్తున్న హెచ్ఎం ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు

మఠంపల్లి, నవంబర్ 12 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల్లో అండర్-17 బాలికల విభాగంలో మండలంలోని వర్దాపురం జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న ఎన్. మల్లీశ్వరి ఆడిన జట్టుకు ద్వితీయ బహుమతి వచ్చింది. హెచ్ఎం ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం మల్లీశ్వరిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించి పాఠశాల, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీ మామిడి వీరస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 'తేజ' విద్యార్థులు

కోదాడ రూరల్ : సూర్యాపేటలో మంగళవారం జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన తేజ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. బి.యశ్వంత్‌రెడ్డి (షాట్‌పుట్), ఎం.లిష్మంత్‌రెడ్డి(200మీటర్ల పరుగు), వై.రణదీప్(800 మీటర్ల పరుగు)కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ రమా సోమిరెడ్డి తెలిపారు.

నృసింహుడి కల్యాణం

కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, నవంబర్ 12 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారికి స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం శాస్త్రోక్తంగా స్వాతికల్యాణం నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో లక్ష్మీనరసింహస్వామి పీఠం వద్ద సోమవారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ మండాది వెంకయ్య, గురుస్వాములు ముత్యాలు, వీరయ్య, పూజారులు రెంటాల సతీశ్‌శర్మ, వెంకటేశ్వరశర్మ, దీక్షస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి : డీఎంహెచ్ఓ

పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కోటాచలం

నూతనకల్, నవంబర్ 12 : ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండ ల కేంద్రంలోని పీహెచ్‌సీని మంగళవారం ఆయన సందర్శించి రికార్డులు, మందులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిని ఆశ్రితరెడ్డి, సీహెచ్ఓ చరణ్‌నాయక్, వైద్య సిబ్బంది ఉన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి : చైర్మన్

వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ రామారావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 12 : ఈ నెల 14నుంచి 20వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించే 57వ జాతీయ వారోత్సవాలను విజయవంతం చేయాలని చైర్మన్ వంగవీటి రామారావు పిలుపునిచ్చారు. గ్రంథాలయంలో మంగళవారం ఆయన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 14న జ్యోతి ప్రజ్వలన, 15న పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన, 17న పాటల పోటీలు, 18న కవి సమ్మేళనం, 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బి.బాలమ్మ, అసిస్టెంట్ లైబ్రేరియన్ వి.శ్యాంసుందర్‌రెడ్డి, ఎంవీ.రంగారావు, ఆర్.విజయభాస్కర్, సైదానాయక్, ఎం.వెంకట్, ఆలూరి విక్రమ్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి: ఎంఈఓ

టీవీ, వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ ఛత్రూనాయక్

గరిడేపల్లి, నవంబర్ 12 : విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా సులభతరంగా బోధించేందుకు ఉపాధ్యాయులు మెళకువలు పాటించాలని ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ అన్నారు. మండల పరిధిలోని సర్వారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆయన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన టీవీ, వాటర్ ఫిల్టర్, వాటర్ ట్యాప్‌లను ప్రారంభించారు. హెచ్ఎం మేకల రాజారావు, ఉపాధ్యాయులు ఎం.గోవింద్,కె.వెంకటేశ్వర్లు, బి.సైదులు, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్, అంగన్‌వాడీ టీచర్ వంశీప్రియ పాల్గొన్నారు.

పట్టుబడిన రేషన్ బియ్యం వేలం

మేళ్లచెర్వు, నవంబర్ 12 : మండల వ్యాప్తంగా ఇటీవల పట్టుబడిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 18న స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మామిడి వీరబాబు అక్రమంగా నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఇటీవల స్వాధీనం చేసుకోగా.. ఈనెల 18న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు హుజూర్‌నగర్ పౌరసరఫరాల గోడౌన్‌లో ఉన్న బియ్యాన్ని పరిశీలించుకోవచ్చని, అదే రోజు ఉదయం 10 గంటల్లోపు రూ. 40వేలు డీడీ తీసి తాసీల్దార్ కార్యాలయంలో అందించాలని కోరారు. ట్రేడింగ్ లైసెన్స్ తప్పనిసరని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామంలో కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తుంగతుర్తి, నవంబర్ 12 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి, అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషు కుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య, ఏపీఎం కొమ్ము రాంబాబు, సీసీ గడ్డం యాదగిరి, ఐకేపీ నిర్వాహకులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు రెడ్డిగూడెం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జడ్పీ సీఈఓ అప్పారావు మంగళవారం వేర్వేరుగా పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగయ్య, తాసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, ఏఈఓ అనూష, ఏపీఎం మైసయ్య ఉన్నారు.

గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి : కలెక్టర్

నూతనకల్ : జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ అధికారులను ఆదేశించారు . మండలకేంద్రంలోని గోదాంలో గన్నీ బ్యాగుల నిల్వలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కాంటా పూర్తి కాగానే రైతుల వివరాలను ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ వేణుమాధవ రావు, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, వ్యవసాయ శాఖ అధికారి మురళి, ఏపీఎం రమణాకర్ ఉన్నారు.

రైతుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

అర్వపల్లి : కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జాజిరెడ్డిగూడెంలోని యోగానంద లక్ష్మీ నరసింహ మార్కెటింగ్ ఉత్పత్తుల సహకార సంఘం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. తాసీల్దార్ శ్రీనివాసులు ఉన్నారు.

తిరుమలగిరి : మండల పరిధిలోని తొండ గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి నరసింహారావు మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఏఓ నాగేశ్వర్‌రావు, ఏఈఓ వెంకట్‌రెడ్డి, సీసీ ఇద్దయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాలకవీడు, నవంబర్ 12 : మండల కేంద్రంలోని పీఎస్‌సీఎస్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ కమలాకర్ ప్రారంభించారు. సీఈఓ వెంకారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

తుంగతుర్తి, నవంబర్ 12 : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని శిగ గౌతమికి ఎన్ఆర్ఐ ఆంగోతు రాజశేఖర్ మంగళవారం ఆర్థిక సాయం అందించారు. రాజశేఖర్ తల్లిదండ్రులు సీతారాం, మాంగాని చేతుల మీదుగా విద్యార్థిని తాత రాములుకు రూ.20వేలు అందించారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి : మాజీ ఎంపీపీ

నాగారం, నవంబర్ 12 : మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోళ్లు జరిపి సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇస్తానన్న రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీపీ కూరం మణీ వెంకన్న మంగళవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని చేశారు. కొనుగోళ్లలో వేగం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

అర్వపల్లి, నవంబర్ 12 : యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చైర్మన్ బోయిలపల్లి రేఖ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. భక్తులకు తాగునీటికి ఇబ్బంది కలుగకుండా సుమారు 1.50లక్షలు సొంత నిధులతో బోరు, వాటర్ ట్యాంక్ నిర్మించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ మడ్డి పద్మ, వేల్పుల రమేశ్, వెంకటేశ్వర్లు, మధుసూదన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా అనంత ప్రకాశ్

అనంత ప్రకాశ్

పాలకవీడు, నవంబర్ 12 : సీపీఎం మండల కార్యదర్శిగా బొత్తలపాలెం గ్రామానికి చెందిన అనంత ప్రకాశ్ నియామకమైనట్లు పార్టీ నాయకులు మంగళవారం తెలిపారు. కమిటీ సభ్యులుగా పగడాల మట్టేశ్, ఏసు రత్నం, గుర్రం ధనమూర్తి, మల్లారెడ్డి, పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సైదయ్య, వీరభద్రం, రమేశ్, సుజనను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

హుజూర్‌నగర్, నవంబర్ 12 : ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. పట్టణంలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, బీఆర్ఎస్‌కేవీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రైస్ మిల్లు డ్రైవర్ల గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉపేందర్, రాము, ముక్కంటి పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడ రూరల్, నవంబర్ 12 : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలోని గాలి శ్రీనివాసనాయుడు సన్నిధానంలో మంగళవారం దాతల సహకారంతో అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాతలు కోటేశ్‌నాయక్, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్లు మృతి

చింతలపాలెం, నవంబర్ 12 : మండలంలోని పులిచింతల ప్రాజెక్టు కాలనీ(పాతనెమలిపురి)లో మంగళవారం కుక్కుల దాడిలో గొర్లు, మేకలు మృతి చెందాయి. సోమవారం రాత్రి దొడ్లో ఉన్న పశువుల మందపై కుక్కలు దాడి చేయగా 20 గొర్లు, మేకలు మృతి చెందాయని రైతు ఆనంగి వెంకయ్య తెలిపారు. వీటి విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని పేర్కొన్నాడు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలి : బీఆర్ఎస్

డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బెజవాడ శ్రవణ్

కోదాడ, నవంబర్ 12 : పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో నిర్మించిన 560 డబల్‌బెడ్రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు అందించాలని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బెజవాడ శ్రవణ్, కౌన్సిలర్ శిరీష ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు లబ్ధిదారులతో కలిసి డబుల్‌బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు.

సైబర్ నేరాలపై కళాజాత

జాన్‌పహాడ్‌లో కళాజాతలో మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

పాలకవీడు, నవంబర్ 12 : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో మంగళవారం సైబర్ నేరాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా హుజుర్‌నగర్ సీఐ చరమందరాజు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు బ్యాంక్, ఆధార్ వివరాలను ఇవ్వొద్దని సూచించారు. ఎస్ఐ లక్ష్మీనర్సయ్య, సిబ్బంది ఉపేంద్రాచారి, నరేశ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ

నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌కు టీవీ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల, నవంబర్ 12 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌కు 2019-20 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం డిజిటల్ బోధనకు ఉపయోగపడే విధంగా రూ.10 వేల విలువైన కలర్ టీవీని హెచ్ఎం బట్టు మధుకు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సైదులు, నాగరాజు, వెంకన్న, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు వీరబాబు, రషీద్ ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వర్‌రావు, నరసింహారావు, భానుమతి, జానయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కలెక్టర్‌పై దాడి అమానుషం : తాసీల్దార్ సైదులు

తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు

నేరేడుచర్ల, నవంబర్ 12 : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్వాల మండలంలో గల లగచర్ల గ్రామానికి సర్వే కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో పాటు ఇతర అధికారులపై దాడి చేయడం అమానుషం అని తాసీల్దార్ సురగి సైదులు అన్నారు. దాడికి నిరసనగా కార్యాలయ సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. డీటీ మానిక, ఆర్ఐ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ ఉన్నారు.

టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

విజయోత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 12 : ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే టీఎమ్మార్పీఎస్ ధర్మం గెలిచిన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం క్రాస్‌రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బాషపంగు సత్యం, కొత్తపల్లి వెంకన్న, నాయకులు ఒగ్గు వెంకన్న, పాతకొట్ల రమేశ్, శంకర్, నాయకులు ఉన్నారు.

సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి : గోవింద్

సీపీఎం మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 12 : ఈ నెల 29న స్థానిక గాంధీపార్కులో నిర్వహించే సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎల్గూరి గోవింద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సీతారాంపురంలోని ఎర్రజెండాల వద్ద కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ వన్‌టౌన్ కార్యదర్శి వి.సాయి కుమార్, మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, వట్టె ఎర్రయ్య, లింగయ్య, పిల్లల సతీశ్, కప్పల సత్యం, గౌస్ పాల్గొన్నారు.

రైతుల గోడును పట్టించుకోని కాంగ్రెస్

- మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 12 : అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. రైతుల గోడును పట్టించుకోకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని వేపల సింగారంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంట కొనుగోలు చేయకుండా రైతులను నిలువునా ముంచిందని విమర్శించారు. వానకాలం సీజన్ ప్రారంభమై 15 రోజులవుతున్నా ఇంకా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో వరి ధాన్యానికి మద్దతు ధర రూ.2800 నుంచి రూ.3200 వస్తే ఇప్పుడు రూ.2200 లకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని మండి పడ్డారు. రూ.2లక్షల రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరిషా కొండారెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మరెడ్డి, మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, హరిలీల పాల్గొన్నారు.

ఐఏఎల్ పట్టణాధ్యక్షుడిగా అబ్దుల్ రహీం

నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కోదాడటౌన్, నవంబర్ 12 : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) పట్టణాధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రహీం ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాది కాకర్ల వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా కోడూరు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌వీ చలం, జాయింట్ సెక్రటరీగా ఆవుల మల్లికార్జున్, కోశాధికారిగా చెన్న పెద్దబ్బాయి, మహిళా ప్రతినిధిగా వి.రాంబాయితో పాటు సభ్యులుగా తదితరులను ఎన్నుకున్నారు. ఈ నెల 30న హన్మకొండలో జరిగే ఐఏఎల్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీధర్, మురళి, నవీన్, నర్సయ్య పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు : ఏఓ

నేరేడుచర్లలో విత్తనాల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏఓ జావిద్

నేరేడుచర్ల, నవంబర్ 12 : నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి జావిద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని విత్తనాల విక్రయ దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేసి, రైతులకు సూచనలు చేశారు. సీడ్ లైసెన్స్ ఉన్న దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బిల్లు లేకుండా విత్తనాలు కొనొద్దన్నారు.

ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్ అందజేత

కొత్త ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్ అందిస్తున్న ఎంఈఓ సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల, నవంబర్ 12 : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులకు మంగళవారం పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం బట్టు మధు, లింగం శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా సర్వీస్ బుక్‌లను అందించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు వై. సత్యనారాయణ రెడ్డి, మాతంగి సైదులు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, దీప్లానాయక్ ఉన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : తాసీల్దార్ సరిత

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తాసీల్దార్ సరిత

నడిగూడెం, నవంబర్ 12 : విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తాసీల్దార్ సరిత అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం ఆమె సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎస్ఐ అజయ్‌కుమార్, ఆర్ఐ గోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ మధునాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వాణి పాల్గొన్నారు.

కోటి దీపోత్సవం

కోటి దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్, నవంబర్ 12 : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని పార్వతి భీమలింగేశ్వ